

ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో హీరో నాని, ఉపాధ్యాయులు

## అబ్బాపూర్ విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత

ములుగు, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : అలయ్ ఫౌండేషన్, హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీ హీరో నాని చేతుల మీదుగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు హైదరాబాద్‌లో ట్యాబ్‌లను అందించారు. ఇందులో భాగంగా ములుగు మండలం అబ్బాపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు సైతం ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భాస్కర్ మాట్లాడుతూ ఫౌండేషన్ అధినేత్రి, సినీ గాయని స్మిత ఆధ్వర్యంలో ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. గణిత ఉపాధ్యాయుడు కందాల రామయ్య విద్యార్థులను ఎంపిక చేసి ట్యాబ్‌లను అందజేసేందుకు కృషి చేశారని అన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3: ద్విచక్ర వాహనం అదుపు తప్పి కల్వర్టులో పడి భూపాలపల్లికి చెందిన ఓ వ్యక్తి మృతిచెందాడు. భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి కథనం ప్రకారం.. మున్సిపాలిటీ పరిధి రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన సతీశ్ సోమవారం ఉదయం పెయింట్ పని నిమిత్తం వెళ్లి వస్తున్న క్రమంలో వేశాలపల్లి వద్ద రాత్రి బైక్ అదుపు తప్పి కల్వర్టు పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం ఉదయం పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతుడిని అతని సోదరుడు ప్రేమ్ గుర్తించడంతో మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు సీఐ తెలిపారు. సతీశ్ మృతితో రాజీవ్‌నగర్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. .

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **MOHAMMED AMMAR HUSSAIN** (Old Name), R/o. H.No. 11-29-21, Deshaipet Road, Near Filter Bed, Warangal-506002, Here by I declare that, I have Changed my name to **MOHAMMED AMMAAR HUSSAIN** (New Name).
NTW-0303

**CHANGE OF NAME**
I, **CHALAMALLA RAJU, S/o. CHALAMALLA SRINIVAS,** My Son's name previously entered in records as **CH. SAI RAKSHITH** instead of **SAI RAKSHIT REDDY CHALAMALLA** and residing at H.No. 1-187, Edullapally, Near Hanuman Temple, Yedullapally, Warangal-506135, T.S., India. and solemnly declare.

**CHANGE OF NAME**
★I, **MAMTHA BHATTAD** (Old Name), **W/o. NAVAL KISHOR BHATTAD,** R/o. Villa No. 62, Ramky Enclave, Station Road, Warangal Dist.-506002, T.S., have Changed my name as **MAMATHA BHATTAD** (New Name) **W/o. NAVAL KISHOR BHATTAD.**
NTW-00

**RENT**
★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

**WANTED**
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు-20, వెడల్పు-24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# 27 రంగులు.. 25 డిజైన్లు

- ఆడబిడ్డలకు సర్కారు కానుక సిద్ధం
- ములుగు, జయశంకర్ జిల్లాలకు చేరిన చీరెలు
- భూపాలపల్లిలో 277 రేషన్ షాపుల ద్వారా 1,54,532 మందికి, ములుగులో 222 షాపుల ద్వారా 1,12,840 మందికి..
- నేటి నుంచి పంపిణీ
- ఏర్పాట్లు చేసిన అధికారులు
- ములుగులో ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి



గణపురంలోని గోదాంలో నిల్వ చేసిన చీరెలు

జయశంకర్ భూపాలపల్లి/ ములుగు, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు నాణ్యమైన చీరెలను చేనేత సంఘాల ద్వారా తయారు చేయించింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02కోట్ల చీరెలను సిద్ధం చేయించింది. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా తయారు చేయించింది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు 27 రంగులు, 25 డిజైన్లతో చీరెలు చేరుకున్నాయి. వివిధ రకాల ఆకర్షణీయ రంగులు, త్రెడ్ బార్డర్‌తో వంద శాతం పాలిస్టర్ ఫిలిమెంట్ నూలు చీరెలను తయారు చేయించారు. 6 మీటర్ల పొడవుగల సాధారణ చీరెలకు అదనంగా వృద్ధ మహిళలు ధరించే 9 మీటర్ల పొడవు గల చీరెలు కూడా తయారు చేయించి పంపించారు. పండుగ సమీపిస్తుండడంతో రేషన్ దుకాణాల ద్వారా నేటి నుంచి పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ మహిళలకు సారె అందివ్వడం 2015 నుంచి ఆనవాయితీగా వస్తున్నది. అప్పటి నుంచి యేటా బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ సారె అందిస్తున్నారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బతుకమ్మ చీరెలు వచ్చేశాయి. జిల్లాలో 1,54,532 మంది మహిళలకు పంపిణీ చేయనున్నారు. డీఆర్‌డీవో పురుషోత్తం ఆధ్వర్యంలో జిల్లాలోని 277 రేషన్ షాపులకు పంపిణీ చేశారు. ములుగు జిల్లాలో 9 మండలాలకు 1,12,840 చీరెలు రాగా 222 రేషన్ షాపుల ద్వారా నేడు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయిన చీరెలను భద్రపర్చేందుకు ఏటూరునాగారంతో పాటు ములుగులో గోదాముల్లో భద్రపర్చారు. ఏటూరునాగారం గోదాము నుంచి వెంకటాపురం(నూగూరు), కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, ఏటూరునాగారం మండలాల మహిళలకు చీరెలను పంపిణీ చేయనున్నారు. ములుగులో ఏర్పాటు చేసిన గోదాం నుంచి తాడ్వాయి, వెంకటాపూర్, గోవిందరావుపేట, ములుగు మండలాలకు చెందిన మహిళలకు చీరెలను సరఫరా చేయనున్నారు.ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### జయశంకర్ జిల్లాల్లో 1,54,532 చీరెలు

భూపాలపల్లి జిల్లాలో 277 రేషన్ షాపులకు 1,54,532 బతుకమ్మ చీరెలు ఇప్పటికే గణపురం గోదాంకు చేరాయి. అక్కడి నుంచి జిల్లాలోని రేషన్ షాపులకు పంపిణీ చేస్తున్నారు. భూపాలపల్లి మండలం, మున్సిపాలిటీలో 33 రేషన్‌షాపులు ఉండగా 25,696 మంది లబ్ధిదారులు ఉన్నారు. చిట్యాల మండలంలో 26 షాపుల ద్వారా 14,354 మందికి, గణపురంలో 19 షాపుల ద్వారా 14,245, కాటారంలో 28 షాపుల ద్వారా 14,326, మహదేవపూర్‌లో 22 షాపుల ద్వారా 12,640, మల్హర్‌లో 15 షాపుల ద్వారా 10,892, మొగుళ్లపల్లిలో 25షాపుల ద్వారా 14,092, మహాముత్తారంలో 24 షాపుల ద్వారా 10,713, పలిమెలలో 8 షాపుల ద్వారా 2,861, రేగొండలో 37 షాపుల ద్వారా 24,274, టేకుమట్ల మండలంలో 24 షాపుల ద్వారా 10,439 మంది లబ్ధిదారులకు చీరెలు పంపిణీ చేయనున్నారు. కాగా ఈ సారి మహిళలతో పాటు వృద్ధులు కట్టుకోవడానికి 6మీటర్లు, 9 మీటర్ల చీరెలను ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేయించింది. 6 మీటర్ల చీరెలు 1,09,950, 9 మీటర్ల చీరెలు 29,977 షాపులకు చేరాయి.

### ములుగు జిల్లాకు 1,12,840 చీరెలు..

ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో 27 రేషన్ షాపుల ద్వారా 11,246 చీరెలు, గోవిందరావుపేటలో 32 షాపుల ద్వారా 12,051, కన్నాయిగూడెంలో 13 షాపుల ద్వారా 4,827, మంగపేటలో 44 షాపుల ద్వారా 17,987, తాడ్వాయిలో 23 షాపుల ద్వారా 8,453, వెంకటాపూర్‌లో 20 షాపుల ద్వారా 13,352, వాజేడులో 12 షాపుల ద్వారా 10,055, వెంకటాపురం(నూగూరు) మండలంలో 16 రేషన్ షాపుల ద్వారా 12,373 చీరెలు అందించనుండగా జిల్లా కేంద్రమైన ములుగు మండలంలో 35 రేషన్ షాపుల ద్వారా అత్యధికంగా 22,496 చీరెలను పంపిణీ చేయనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో నేడు అందజేయనున్నారు.





### పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

బతుకమ్మ చీరెలను నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తాం. ఇందుకోసం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేశాం. అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తాం. ఇప్పటికే ఆయా గ్రామాలకు చీరెల తరలింపు పూర్తయింది. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాటారంలో మంథని జడ్పీ చైర్మన్ పుట్ట మధు చీరెల పంపిణీని ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి లబ్ధిదారులకు చీరెలు అందజేశారు.

*–నాగపద్మజ, పురుషోత్తం, డీఆర్‌డీవో, ములుగు, జయశంకర్ జిల్లా*

# అన్ని వర్గాల పండుగలకు ప్రాధాన్యం

- జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- ములుగు జిల్లా కేంద్రంలో లబ్ధిదారులకు బతుకమ్మ చీరెల పంపిణీ



బతుకమ్మ చీరెలు అందుకున్న మహిళలతో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ములుగురూరల్, అక్టోబర్ 3 : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలకు ప్రాధాన్యం ఇస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తెలిపారు. మంగళవారం సాయంత్రం ములుగు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరెలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇంటిలో రాఖీ పండుగ సందర్భంగా సోదరి సోదరుడికి రాఖీ కడితే కట్నంగా చీరె ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నదని, సీఎం కేసీఆర్‌కు తెలంగాణలో ఉన్న ఆడబిడ్డలందరూ సోదరి సమానులే అన్నారు. ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి దసరా పండుగకు సీఎం కేసీఆర్ ఆడబిడ్డలను గుర్తుంచుకొని చీరెలను అందిస్తున్నారని, బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్నారు.

### స్వరాష్ట్రంలోనే క్రీడాకారులకు గుర్తింపు

సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి అన్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. క్రీడాకారులకు అవసరం నిమిత్తం గ్రామాల్లో క్రీడా మైదానాలు నిర్మించినట్లు చెప్పారు. గ్రామాల్లోని యువతలో క్రీడా స్ఫూర్తిని నింపి వారిని గొప్ప క్రీడాకారులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అలాగే దేహదారుఢ్యాన్ని నైపుణ్య పర్చుకునేందుకు జిమ్ పరికరాలు సైతం అందిస్తునట్లు చెప్పారు. ప్రతి క్రీడా వస్తువులతో పాటు డంబుల్స్‌ను గ్రామాల వారీగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కిట్లు గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, డీపీవో వెంకయ్య, డీఆర్‌డీవో నాగపద్మజ, డీఎల్‌పీవో స్వరూప, ఎంపీడీవో ఎక్బాల్ హుస్సేన్, ఎంపీవో రహీమోద్దీన్ పాల్గొన్నారు.

**CHAITANYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Kazipet, Hyderabad Highway, Rampur (V), Kazipet (M), Hanumakonda (TS) – 506 151
Email : cipswarangal2007@gmail.com Cell No. 9246895795, 9246895798

**NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024**

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | CIPH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | CIPH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | CIPH1 |
| | 3. Drug Regulatory Affairs | 15 | 04 | CIPH1 |
| | 4. Industrial Pharmacy | 15 | 04 | CIPH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- **Secretary & Correspondent**